సిద్దెంకిలో మహిళా సంఘం భవనం ప్రారంభిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

జనగామ రూరల్, జనవరి 31: మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా కృషి చేయాలని సర్పంచ్ సుంకరి నిర్మల, ఎంపీటీసీ బండ లక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని సిద్దెంకిలో మహిళా సంఘం నూతన భవనాన్ని వారు ప్రారంభించారు. పొదుపు అలవర్చుకోవడంతోపాటు తీసుకున్న రుణాలను క్రమపద్ధతిలో చెల్లించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. పాలకమండలి ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుంకరి ఉపేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మధు, వార్డు సభ్యులు పుప్పాల కరుణాకర్, గుర్రపు స్వప్న, సువర్ణ, గుండ అలివేలు, మడిపల్లి బాలయ్య, బాలనర్సయ్య, నాగమణి, ముస్త్యాల సురేశ్, బోళ్ల ఆంజయ్య, బిట్ల ఉపేందర్ రెడ్డి, వీవోలు మాధవి, అనిత, మణెమ్మ, అలివేల, లత, కారోబార్ బీదని బాల్‌నర్సయ్య పాల్గొన్నారు.

గ్రామాల ప్రత్యేకాధికారులు వీరే..

నర్మెట, జనవరి 31: సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో నేటి నుంచి ప్రతి గ్రామానికి ప్రత్యేకాధికారి బాధ్యతలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మండలంలో 17గ్రామాలుండగా వీటిని సంబంధిత అధికారులకు కేటాయించారు. ఆగాపేటకు మండల వ్యవసాయ అధికారి సంతోషి, అమ్మాపురం ఏఈవో కన్నయ్య, బొమ్మకూర్‌కు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రశాంత్, దొంగచెలిమితండాకు హెల్త్ సూపర్‌వైజర్ భాగ్య, గండిరామవరానికి ఏఈవో భవాని, గుంటూరుపల్లికి పశువైద్యాధికారి నేహ, హన్మంతాపూర్‌కు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుమతి, ఇప్పలగడ్డకు ఏఈవో జగదీశ్, ఇసుకబాయితండాకు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునితాదేవి, కన్నెబోయినగూడేనికి ఇరిగేషన్ ఏఈ సుకన్య, లోక్యతండాకు పీఆర్ ఏఈ ప్రదీప్, మచ్చుపహాడ్‌కు ఆర్ఐ సాయిబాబా, మల్కపేటకు ఏఈవో అనిత, మాన్‌సింగ్‌తండాకు మిషన్ భగీరథ అధికారి ఫరూక్, నర్మెటకు ఇరిగేషన్ ఏఈ వెంకన్న, సూర్యబండతండాకు సీనియర్ అసిస్టెంట్ యాదయ్య, వెల్దండకు జేఈవో సుభద్రను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించారు. వీరు నేటి నుంచి విధుల్లో చేరనున్నారు.

ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్‌వైర్ చోరీ

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 31 : మండలంలోని రాఘవాపూర్‌లో వ్యవసాయ బావుల వద్ద మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్ వైర్‌ను చోరీ చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ట్రాన్స్‌కో డీఈ హు స్సేన్‌నాయక్ బుధవారం తెలిపారు. రా ఘువాపూర్‌లోని సలుగుల పవన్‌కుమార్ వ్యవసాయ బావి వద్ద 25కేవీ రెండు ట్రా న్స్‌ఫార్మర్లలోని కాపర్‌వైర్‌ను చోరీ చేశారని ఆయన తెలిపారు. దీంతో రూ.లక్షకు పైగా నష్టం జరిగిందన్నారు. చోరీపై ఏఈ చంద్రమోహన్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లను పునరుద్ధరించి పంట నష్టం జరుగకుండా చూడాలని పలువురు రైతులు అధికారులను కోరారు.

ట్రాక్టర్ ట్రాలీ కిందపడి యువకుడి మృతి

బాలకృష్ణ (ఫైల్)

తరిగొప్పుల,జనవరి 31 : ట్రాక్టర్ ట్రాలీ కింద పడి యువకుడు మృతి చెందిన ఘటన మండలకేంద్రంలో జరిగింది. స్థానిక ఎస్సై దూదిమెట్ల నరేశ్‌యాదవ్ తెలిపిన ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కర్రె బాలకృష్ణ(18) మంగళవారం రాత్రి ఇంటి వద్ద ట్రాక్టర్‌తో పనిచేస్తున్న క్రమంలో వెనుక ఉన్న ట్రాలీ లేచి కిందపడింది. ఈ ఘటనలో బాలకృష్ణ అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

ప్రజల సహకారంతో గ్రామాల్లో అభివృద్ధి

జీపీ పాలకవర్గాల వీడ్కోలు సమావేశాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు

కొడకండ్ల : సమావేశంలో మాట్లాడుతున్న మధుసూదన్

కొడకండ్ల, జనవరి 31 : ప్రజల ఆశీర్వాదం, అధికారుల సహకారంతో మండలకేంద్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి చేశామని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు, కొడకండ్ల సర్పంచ్ పసునూరి మధుసూదన్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో వ్య వసాయ మార్కెట్ చైర్మన్ పేరం రాము, టీఎస్ఈజీసీ సభ్యుడు అందె యాకయ్య, బీఆర్ఎస్ మం డల అధ్యక్షుడు సిందె రామోజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ గ్రామా ల్లో ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోయిని రమేశ్, కార్యదర్శి గంట శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ కుందూరు అమరేందర్ రెడ్డి, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. మరోవైపు నర్సింగాపురం సర్పంచ్ దండెంపల్లి శ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఎంపీడీవో నాగశేషాద్రి సూరి, ఉపసర్పంచ్ కప్పల శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీశ్, సొసైటీ డైరెక్టర్ సోమేశ్, కప్పల లింగయ్య, పంచాయతీ కార్యదర్శి సందీప్ పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు గ్రామస్తుల సన్మానం

బచ్చన్నపేట : మండలంలోని వీఎస్సార్‌నగర్, బచ్చన్నపేట, నారాయణపూర్, గోపాల్‌నగర్ గ్రామాల సర్పంచులను బుధవారం పంచాయతీ పాలకవర్గాలు ఘనంగా సన్మానించాయి. ఈ సమావేశాల్లో కోనేటి స్వామి, వడ్డేపల్లి మల్లారెడ్డి, మాసపేట రవీందర్‌రెడ్డి, పర్వతం మధుప్రసాద్‌కు అధికారులు, సిబ్బంది శాలువాలు కప్పి మెమెంటోలు బహూకరించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, వీవోఏలు, ఏఎన్ఎం, లైన్‌మెన్లు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ఐదేళ్లు కృషి చేసిన సర్పంచ్‌ల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు స్వామి, మల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేశామన్నారు. మరోవైపు జనగామ నియోజకవర్గ కోఆర్డినేటర్ జంగిటి నరేశ్ ఆధ్వర్యంలో నారాయణపూర్ పాలకవర్గాన్ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి దేవిప్రసాద్, మోకు కవిత, సిబ్బంది అశోక్, చక్రధర్, కిష్టయ్య, గోపాల్, నర్సమ్మ, ఉపసర్పంచ్ నరేశ్, మల్లేశ్, సిద్ధేశ్వరి, ప్రణీత, సురేందర్‌రెడ్డి, సత్యనారాయణ, ధనుంజయ్, శ్రీకాంత్, భానుకుమార్, రాములు, రామచంద్రం, అన్వర్, దయాకర్, కారోబార్ ప్రభాకర్, కొండ లలిత పాల్గొన్నారు. అనంతరం సిబ్బందిని గోపాల్‌నగర్ సర్పంచ్ మధు సత్కరించారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో లింగాలఘనపురాన్ని అభివృద్ధి చేశానని సర్పంచ్ సాదం విజయామనోహర్ అన్నారు. బుధవారం నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. సీసీ రోడ్ల నిర్మాణానికి, పల్లెప్రకృతివనం, శ్మశాన వాటిక ఏర్పాటుకు కృషి చేశానన్నారు. గ్రామ పంచాయతీకి భవన నిర్మాణం కోసం కృషి చేసినా కొన్ని అవాంతరాలతో నెరవేరలేదన్నారు. ఎంపీవో మల్లికార్జున్, ఎంపీటీసీ కేమిడి భిక్షపతి, ఉపసర్పంచ్ కేమిడి కవితావెంకటేశ్, నాయకులు నీలం మోహన్, హెచ్ఎం మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, కారోబార్ బోయిని సురేశ్‌కుమార్, పంచాయతీ సిబ్బంది ఎండీ గౌస్, ఎండీ ఈసుబ్, మల్లేశం పాల్గొన్నారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల : మండలంలోని సింగరాజుపల్లి సర్పంచ్ గోపాల్దాస్ మల్లేశ్‌తో పాటు ఉపసర్పంచ్ కొండా చిన బుచ్చిరెడ్డి, వార్డు సభ్యులను వైస్ ఎంపీపీ కత్తుల విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి గౌరిగె సంపత్‌కుమార్ సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన అభివృద్ధిని వారు గుర్తు చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కొంగరి రాములు, జోగు సోమరాజు, గర్దాసు రాములు, జటింగి చిన వీరయ్య, కొండ సరిత, పుష్పలత, రాపాక సోమనర్సమ్మ, చింతల రేణుక, అటికం ఎల్లమ్మను సన్మానించారు

బచ్చన్నపేట : సర్పంచ్ స్వామిని సన్మానిస్తున్న గ్రామస్తులు

లింగాలఘనపురం : మాట్లాడుతున్న సర్పంచ్ సాదం విజయామనోహర్

దేవరుప్పుల : సింగరాజుపల్లి జీపీ పాలకవర్గాన్ని సత్కరిస్తున్న విజయకుమార్‌రెడ్డి

అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దూదిమెట్ల బాలరాజుయాదవ్

బచ్చన్నపేటలో మాట్లాడుతున్న బాలరాజుయాదవ్

బచ్చన్నపేట, జనవరి 31 : ప్రజలకు అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదని గొర్రెలు, మేకల పెంపకందారుల కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దూదిమెట్ల బాలరాజు యాదవ్ అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు 65లక్షల మంది కార్యకర్తలు ఉన్నారన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 17 పార్లమెంటు నియోజకవర్గాల్లో గులాబీ జెండా ఎగురవేసేందుకు కృషి చేస్తామన్నారు. అధికారంలోకి రాగానే రూ.2లక్షల పంట రుణాలు మాఫీ చేస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి నేడు ఆ మాటే మాట్లాడడం లేదని విమర్శించారు. అనతి కాలంలోనే రూ.14వేల కోట్లు అప్పులు చేశారని పేర్కొన్నారు. ఉద్యమాలకు పురిటిగడ్డ అయిన జనగామలో పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించారని వివరించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని ఆయన కోరారు. పడమటికేశ్వాపూ ర్ సర్పంచ్ గిద్దెల రమేశ్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, నాయకులు ఎండీ ష బ్బీర్, జిల్లా సందీప్, జావీద్, పడిగెల కరుణాకర్‌రెడ్డి, సతీశ్, జంగిటి సిద్ధులు, కొమ్ము రాజు, బొమ్మెన సందీప్‌గౌడ్, వినోద్, శివకుమార్, సురేశ్, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

జీపీ భవనం ప్రారంభం

జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ నల్లా నాగిరెడ్డి

పాలకుర్తి, జనవరి 31: మండలంలోని గుడికుంట తండాలో రూ.22 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని సర్పంచ్ బానోత్ క్రాంతి యాకూబ్ నాయక్‌తో కలిసి ఎంపీపీ నల్లా నాగిరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి సర్పంచ్‌లు చేసిన కృషి మరవలేనిదన్నారు. ఈ.కార్యక్రమంలో సర్పంచ్‌లు వీరమనేని యాకాంతారావు, బొమ్మగాని కుమార్, ఎంపీటీసీ మాటూరి యాకయ్య, ఉపసర్పంచ్ మూర్తి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గిరగాని కుమార్‌స్వామిగౌడ్, బీఆర్ఎస్ నాయకులు మహేందర్‌నాయక్, బాలునాయక్ పాల్గొన్నారు.

14మంది బాలలను చేరదీసిన సంక్షేమశాఖ

మెకానిక్ షాప్‌లో తనిఖీ చేస్తున్న ఆపరేషన్ స్మైల్ ఎక్స్ బృందం

జనగామ చౌరస్తా, జనవరి 31 : తప్పిపోయిన పిల్లలు, బాల కార్మికులు, యాచక వృత్తిలో కొనసాగుతున్న బాలలను గుర్తించేందుకు మహిళా, శిశు సంక్షేమ, కార్మిక, పోలీసుశాఖ సంయుక్తంగా చేపట్టిన 'ఆపరేషన్ స్మైల్ ఎక్స్' విజయవంతంగా ముగిసింది. దీనికి సంబంధించిన వివరాలను జనగామ అర్బన్ ఎస్సై ఎం శ్వేత వెల్లడించారు. బుధవారం పట్టణంలోని పలు వ్యాపార సంస్థల్లో ఆపరేషన్ స్మైల్ ఎక్స్ బృందం తనిఖీలు నిర్వహించిందని ఆమె వివరించారు. జనగామ సబ్ డివిజన్ పరిధిలోని హోటళ్లు, మెకానిక్ షాపులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, స్కూల్ డ్రాపౌట్స్ ప్రాంతాల్లో తొమ్మిది మంది బాలురను గుర్తించి వారి రక్షణ కోసం చైల్డ్ వెల్ఫేర్ జిల్లా కమిటీకి అప్పగించినట్లు శ్వేత పేర్కొన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ పరిధిలో ఐదుగురు చిన్నారులను గుర్తించినట్లు తెలిపారు. నెల రోజుల్లో జిల్లా వ్యాప్తంగా 14మంది బాలలను గుర్తించినట్లు వెల్లడించారు. బాలలతో పనులు చేయిస్తున్న వారిపై కేసులు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు. పిల్లలు తప్పిపోయినా, బాల కార్మికులుగా కనిపించినా లేదా భిక్షాటనలో ఉన్నట్లు కనిపిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోలీసు డయల్ 100 లేదా 112కు ఫోన్ చేసి సమాచారం అందించాలని శ్వేత ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో బృందం సభ్యులు, హెడ్ కానిస్టేబుళ్లు తిరుపతి, మొగిలి, కానిస్టేబుల్ సుందర్‌నాథ్, డబ్ల్యూపీసీ విద్యా, జిల్లా బాలల సంరక్షణ విభాగం సిబ్బంది ప్రణయ్, అవినాష్, రంజిత్ పాల్గొన్నారు.

జనగామలో పారిశుధ్య పనుల తనిఖీ

జనగామలో మురుగు కాల్వను పరిశీలిస్తున్న పింకేశ్‌కుమార్

పరిశుభ్రత పాటించాలని అదనపు కలెక్టర్ సూచన

జనగామ చౌరస్తా, జనవరి 31 : జనగామ పట్టణంలోని అంబేద్కర్‌నగర్, కురుమవాడ, ధ ర్మకంచ ఏరియా ల్లో జరుగుతున్న పారిశుధ్య పనుల ను అదనపు కలెక్ట ర్ పర్మర్ పింకేశ్ కుమార్ బుధవా రం పరిశీలించా రు. నెహ్రూ పార్కు సమీపంలోని శ్మశాన వాటిక వద్ద చెత్తను తొలగించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించా రు. రోడ్లపైన బహిరంగ మూత్ర విసర్జన చేస్తు న్న పలువురిని గుర్తించి కౌన్సెలింగ్ నిర్వహించారు. మరోసారి అలా చేయకుండా వారికి రూ.500 జరిమానా విధించారు. ఈ సందర్భంగా పింకేశ్ కుమార్ మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ చంద్రమౌళి, వైస్‌చైర్మన్ మేకల రాంప్రసాద్, కర్రె శ్రీనివాస్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899. NT-319428

CHANGE OF NAME

★I, THONUPUNOORI PRABHAKAR (New Name) previously THONUPNOORI PRABHAKAR (Old Name), S/o MALLAIAH. R/o. H.No. 11-23-2367/7, Navayuga Colony, Deshaipet Road, Warangal District. T.S. and solemnly declare. NTW-16895

★I, AYESHA SIDDIQUA, R/o. 31-3-757/1/501, MPSR Towers, F.No. 501, Parimala Cly., Waddepally, Hanamkonda Warangal-Urban-506 370. Changed My Name As AYESA SIDDIQI, W/o. Moosa Khan. NT-319681

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

అక్రమ పట్టాలను రద్దు చేయాలి : సీపీఐ

తరిగొప్పుల, జనవరి 31 : అక్రమంగా భూమిని పట్టా చేసుకున్న వారిపై చర్యలు తీసుకుని గొల్ల కురుమలకు న్యాయం చేయాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు సుగుణ రెవెన్యూ అధికారులను కోరారు. బుధవారం మండలంలోని నర్సాపూర్‌లో ఆమె విలేకరులతో మాట్లాడారు. అబ్దుల్‌నాగారం శివారు సర్వే నంబర్ 135లోని ఎనిమిది ఎకరాల భూమిని ఖాతా చంద్రయ్య, ఖాతా సాయిలు, ఖాతా బాలయ్య వారి కుటుంబ సభ్యుల అవసరాల నిమిత్తం 1992 లో నర్సాపూర్‌కు చెందిన 25మంది గొల్లకురుమలకు విక్రయించారు. నాటి నుంచి గొల్లకురుమలు ఈ భూమిలో జీవాలను మేపుతూ ఉ పాధి పొందుతున్నారు. అయితే భూమిని విక్రయించిన వారి వారసులైన ఖాతా వెంకటేశ్, నరసింహారావు, వెంకటయ్య, భాస్కర్, పవణ్ కల్యాణ్, యాదగిరి అక్రమంగా పట్టాలు చేసుకుని గొల్ల కురుమలను ఇబ్బందికి గురి చేస్తున్నారని సుగుణ తెలిపారు. దీనిపై రెవెన్యూ అధికారులు పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గుంటి కుమారస్వామి, పోచయ్య, ఎనుగుల వెంకటయ్య, కొమురయ్య పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై ఇంటింటి సర్వే

దేవరుప్పుల, జనవరి 31: మండల కేంద్రంలో బుధవారం జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే చేపట్టారు. సీజనల్ వ్యాధులు, నివారణ చర్యలతోపాటు తీసుకోవాల్సిన పోషక విలువలున్న ఆహారంపై బృందం సభ్యులు సర్వే నిర్వహించారు. మొదటి విడుతలో స్థానిక ఆరోగ్య సిబ్బంది సహకారంతో ఇంటి యజమాని పేరు నమోదు చేస్తుండగా, రెండో విడుతలో 200 ప్రశ్నలతో కూడిన ప్రశ్నావళిని కుటుంబ సభ్యులకు వివరించి సమాచారాన్ని సేకరిస్తారని వారు తెలిపారు. అయోడిన్ లోపాలు, తాగు నీటి కాలుష్యం, బీపీ, షుగర్ వ్యాధులుంటే నమోదు చేస్తారన్నారు. తద్వారా ప్రజల ఆరోగ్యానికి అధికారులు చర్యలు తీసుకుంటారని సర్వే టీమ్ ఐటీ సభ్యుడు సాయి తెలిపారు. కార్యక్రమంలో టీమ్ సభ్యులు మ్యాపర్ అజయ్, లిస్టర్ మహేశ్, ఆశ కార్యకర్తలు జ్యోతి, పుష్ప పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం

లింగాలఘనపురం, జనవరి 31 : మండలంలోని ఏనెబావిలో నిర్మించనున్న పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి రూ.25వేల విరాళాన్ని అందించారు. బుధవారం గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు హైదరాబాద్‌కు వెళ్లి గుడి వంశీధర్‌రెడ్డిని కలిసి ఆలయ నిర్మాణంపై వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఆయన విరాళం అందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పుట్ట సిద్ధులు, నాయకులు ఇట్టబోయిన మహేందర్, పొన్నం పరమేశ్, కనకయ్య, రమేశ్, కమలాకర్, శేఖర్, కిష్టయ్య పాల్గొన్నారు.

'బిల్లులు చెల్లించాలి'

బచ్చన్నపేట, జనవరి 31: మండలంలోని కేశిరెడ్డిపల్లికి చెందిన పాడి రైతులకు విజయ డెయిరీ నుంచి రెండు నెలలుగా బిల్లులు అందక ఇబ్బందులు పడుతున్నారని మిల్క్ సొసైటీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి అన్నారు. దీనిపై బుధవారం గ్రామంలోని పాలకేంద్రం వద్ద రైతులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్షం రోజులకోసారి బిల్లులు ఇవ్వాల్సి ఉన్నా డెయిరీ యాజమాన్యం 45రోజులైనా ఇవ్వడంలేదన్నారు. ఇప్పటికైనా రైతుల సమస్యను గుర్తించి వెంటనే బిల్లులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

రూ. 27వేల విలువైన మద్యం సీజ్

రఘునాథపల్లి, జనవరి 31: మండలంలోని ఖిలాషాపురంలో నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న మద్యాన్ని టాస్క్‌ఫోర్స్ అధికారులు సీజ్ చేశారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ముప్పిడి సక్కుబాయి నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తున్నదనే సమాచారంతో బుధవారం తనిఖీలు నిర్వహించగా రూ.27,170 విలువైన మద్యం పట్టుబడింది. నిందితులపై కేసు నమో దు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమం లో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రమేశ్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే కడియం పరామర్శ

మృతురాలి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కడియం

స్టేషన్ ఘన్‌పూర్/చిల్పూరు/రఘునాథపల్లి, జనవరి 31 : మండలంలోని నమిలిగొండకు చెందిన జింక భిక్షపతి సతీమణి(40) అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి మృతదేహాన్ని సందర్శించి నివాళుల ర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆ యన వెంట సర్పంచ్ డ్యాగల ఉప్పలస్వామి, ఎంపీటీసీ పురమాని రజాక్ యాదవ్, ఉపసర్పంచ్ రామచంద్రం, గ్రామ అధ్యక్షుడు కోల హరికృష్ణ, గాదె శ్రీధర్, కొమురయ్య, ప్రభాకర్, రవి, లద్దునూరి రా జు ఉన్నారు. ఇది లా ఉండగా చిల్పూరు మండలం పల్లగుట్టలో ఇటీవల మృతి చెందిన కుంచాల మల్లమ్మ, చిర్ర లక్ష్మి, ఉమ్మగోని గోపాల్, బోయిన కుమార్ కుటుంబాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు. గుండె ఆపరేషన్ అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న గుర్రపు రవీందర్, వేల్పుల లక్ష్మిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చిల్పూరు ఆలయ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, సొసైటీ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, మార్కెట్ డైరెక్టర్ చల్లారపు శ్యామ్‌సుందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ భూక్యా స్వామినాయక్, ఉపసర్పంచ్ బత్తిని శ్రీనివాస్ పాల్గొన్నారు. రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపురం మాజీ సర్పంచ్ అల్లిబిల్లి నర్సయ్య తండ్రి చిన్న వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేశ్‌యాదవ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గొరిగె రవి, జిల్లా సభ్యులు మారుజోడు రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మల్కపురం లక్ష్మయ్య, చెంచు రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

57మంది స్టాఫ్

నర్సుల నియామకం

జనగామ చౌరస్తా, జనవరి 31 : జిల్లాలో కొత్తగా 57 మంది స్టాఫ్ నర్సుల నియామకం జరిగిందని డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీదేవి తెలిపారు. వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నియామక ప్రక్రియలో భాగంగా బుధవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా స్టాఫ్ నర్సులు నియామక పత్రాలు అందుకున్నట్లు ఆమె వెల్లడించారు. కలెక్టరేట్ నుంచి హైదరాబాద్‌కు రెండు ప్రత్యేక బస్సుల్లో స్టాఫ్ నర్సులతోపాటు వైద్యారోగ్యశాఖ అధికారులు బయలుదేరి వెళ్తుండగా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. వైద్యారోగ్యశాఖ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అశోక్‌కుమార్, డాక్టర్ రవీందర్ పాల్గొన్నారు.

జీపీ కార్యదర్శులు బాధ్యతగా వ్యవహరించాలి

చిల్పూరు, జనవరి 31 : గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీకాలం ముగుస్తున్నందున గ్రామ కార్యదర్శులు బాధ్యతగా వ్యవహరించాలని జడ్పీ సీఈవో అనిల్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ భవనంలో ఎంపీడీవో వేణుగోపాల్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్పంచ్‌ల వద్ద ఉన్న ఎంబీ రికార్డులు, డిజిటల్ కీలను తీసుకుని భద్రపర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మాధుసూదనాచారి, ఏపీవో మోహన్‌రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భూక్యా రజిత , ఈసీ కిరణ్‌కుమార్, టీఏ చేరాలు పాల్గొన్నారు.

పౌరహక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుధాకర్

జనగామ రూరల్, జనవరి 31: మండలంలోని ఓబుల్‌కేశ్వాపూర్‌కు చెందిన పగిడిపల్లి సుధాకర్‌ను మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ నేషనల్ కౌన్సిల్ చైర్మన్ ఫణిమాధవ్, కార్యదర్శి సతీశ్ దేవరకొండ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ కొమ్ము సుజాత, జగదీష్ తదితరులు సుధాకర్‌ను అభినందించారు.

రాముడి పాదుకల ఊరేగింపు

బచ్చన్నపేట, జనవరి 31 : కేశిరెడ్డిపల్లిలో మంగళవారం రాత్రి అయోధ్యలోని శ్రీరాముడి పాదుకలను భక్తులు ఊరేగించారు. నర్మెట మండలం అమ్మాపురం, వెల్దండ నుంచి మండలంలోని బండనాగారం ద్వారా కేశిరెడ్డిపల్లికి చేరుకోగా హనుమాన్ భక్తులు ఘనస్వాగతం పలికారు. వీరధర్మజ పీఠాధిపతి ఆధ్వర్యంలో సిద్దిపేట పీఠాధిపతి ద్వారా శోభాయాత్ర నిర్వహిం చారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 31 : మండలంలోని చాగల్లుకు చెందిన స్వాగత్ యూత్ సభ్యుడు మహంకాళి హరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో మృతుడి కుటుంబాన్ని యూత్ సభ్యులు బుధవారం పరామర్శించి రూ.48,750 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు కూన రాజు, రమేశ్, చందు, నరేశ్, ఇమ్రాన్, అశోక్, అరుణ్, అనిల్ పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేయించుకోవాలి

కొడకండ్ల, జనవరి 31 : వరంగల్, ఖమ్మం, నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి త్వరలో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో పట్టభద్రులు ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ అంజయ్య అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి6లోగా ఓటు హక్కు కోసం ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేయాలని సూచించారు. ఎంపీడీవో నాగశేషాద్రి, డీటీ చంద్రమోహన్ పాల్గొన్నారు.

జీజేహెచ్‌పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లు

పాలకుర్తి, జనవరి 31: గౌడజన హక్కుల పోరాట సమితి(జీజేహెచ్‌పీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పాలకుర్తికి చెందిన మూల వెంకటేశ్వర్లు గౌడ్‌ను నియమించారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యెలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ ఉప్పల్‌లోని రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ప్రకటించారు. వెంకటేశ్వర్లుగౌడ్‌ను పలువురు అభినందించారు.



గడ్డం సమ్మయ్యను సన్మానిస్తున్న సీహెచ్‌పీఎస్ నాయకులు

పద్మశ్రీ గడ్డం సమ్మయ్యకు సన్మానం

దేవరుప్పుల, జనవరి 31: పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్యను ఆయన స్వగ్రామమైన అప్పిరెడ్డిపల్లిలో బుధవారం చిందు హక్కుల పోరాట సమితి(సీహెచ్‌పీఎస్) రాష్ట్ర కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడ్డం తిరుపతి, ప్రధాన కార్యదర్శులు గజివెల్లి పరమే శ్, గడ్డం చిరంజీవి నేతృత్వంలో పలు జిల్లాల బాధ్యులు శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షులు గజివెల్లి ప్రభాకర్, గజివెల్లి రాజు పాల్గొన్నారు.

కామర్స్ మీట్‌కు అపూర్వ స్పందన

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 31 : స్థానిక విద్యాజ్యోతి డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన కామర్స్‌మీట్‌కు అపూర్వ స్పందన లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ థామస్ కిరణ్ తెలిపారు. కేయూ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం ప్రొఫెసర్ రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కామర్స్ విభాగాధిపతి మధుబాబు, మర్రిరెడ్డి రాయపురెడ్డి, రామకృష్ణ, లత, ప్రత్యూష, సునీత తదితరులు పాల్గొన్నారు.